క్లుప్తంగా

భూముల కౌలు వేలం ద్వారా రూ.3.93 లక్షల ఆదాయం

పెనుగంచిప్రోలు: గ్రామంలో ఉన్న శ్రీతిరుపతమ్మ వారి ఆలయ భూముల కౌలు వేలం ద్వారా రూ.3.93 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ జీవీడీఎన్ లీలాకుమార్ తెలిపారు. ఆలయ బేడా మండపంలో బుధవారం జరిగిన బహిరంగ వేలంలో మూడేళ్ల పాటు భూములు సాగు చేసుకునేందుకు రంగిశెట్టి శ్రీకాంత్, కట్టా సామ్రాజ్యం హెచ్చు పాటదారులుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ ప్రారంభం

నందిగామటౌన్: వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మన వంతుగా కూడా ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన పెరుగు పెద్ద నరసింహారావు, సీతారత్నం జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ నీరు ఎంతో విలువైనదని నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడుకోవాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెద్ద నరసింహారావు, సీతారత్నం జ్ఞాపకార్థం వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసిన కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో గ్రామ నాయకుడు పెమ్మసాని నరసింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నందిగామ @ 42.3 డిగ్రీలు

నందిగామ: గత రెండు రోజులుగా నందిగామ ప్రాంతంలో భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఒక్కసారిగా మారిన వాతావరణంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వాతావరణ శాఖ అధికారుల సమాచారం ప్రకారం నందిగామ పట్టణంలో మంగళవారం పగటి ఉష్ణోగ్రతలు 40.8 నమోదు కాగా రాత్రి ఉష్ణోగ్రతలు 22.7 డిగ్రీలుగా నమోదయ్యాయి. బుధవారం నందిగామ పట్టణంలో పగటి ఉష్ణోగ్రతలు 42.3 డిగ్రీలు నమోదయింది. ఈ ఏడాదిలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత. ఉదయం తొమ్మిది గంటలు దాటితే బయటికి రాలేని పరిస్థితి కనిపిస్తోంది.మధ్యాహ్నం సమయంలో ప్రధాన రహదారులు సైతం నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి.

మందుల దుకాణాల్లో డ్రగ్ అధికారుల దాడులు



పెనుగంచిప్రోలు: గ్రామానికి చెందిన ముండ్లపాటి ప్రభాకర్ స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం విజయవాడకు చెందిన డ్రగ్ కంట్రోలర్ అసిస్టెంట్ డైరెక్టర్లు సురేష్, అరుణ స్థానిక మందుల దుకాణాల్లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మందుల దుకాణాల్లో ఫార్మసిస్టులు ఎవ రూ ఉండటం లేదని, కొన్ని చోట్ల నాసిరకం మందు ల విక్రయంతో పాటు, గడువు ముగిసిన మందులు కూడా ఉన్నట్లు గుర్తించారన్నారు. అధికారుల రాకను గుర్తించిన పలు దుకాణాల వారు సాయంత్రం తలుపులు మూసేశారు. మరోమారు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి నివేదికను ఉన్నతాధికారులకు ఇస్తామని తెలిపారు.

పండుగలా జగనన్నా నువ్వే మా భవిష్యత్తు

గుండబోయినపాలెం(జగ్గయ్యపేట): జగనన్నా నువ్వే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నియోజకవర్గంలో పండుగలా సాగుతోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని గుండబోయినపాలెం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ నాలుగేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన పథకాలను వివరించారు. గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనకు వ్యత్యాసాన్ని గమనించాలని కోరారు. అనంతరం గృహ యజమానుల అనుమతితో వారి ఇంటి గోడలకు, సెల్ ఫోన్‌లకు స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసరగడ్డ రామారావు, జంగాల వాసు, శేషయ్య, మధు, మండవ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే బంగారు భవిష్యత్తు

అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): జగనన్న తోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు సాధ్యమని ప్రతి చోటా, ప్రతి నోటా ప్రజలు ఆనందంగా చెబుతున్నారని మండలంలోని అనిగండ్లపాడు గ్రామ సర్పంచ్ బి.జ్యోతి బ్రహ్మం అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వపాలనపై అభిప్రాయాలు సేకరించారు. లబ్ధిదారుల అనుమతితో వారి ఇళ్లకు, సెల్‌ఫోన్లకు స్టిక్కర్లు అతికించారు. వారి సెల్ ఫోన్ల నుంచి మిస్డ్‌కాల్ ఇప్పించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పిడికిటి కోటేశ్వరరావు, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ జాన్‌మియా, సచివాలయాల మండల కన్వీనర్ శామ్యూల్, ఆలయ డైరెక్టర్ కోలా రామారావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వీరులపాడులో...

వీరులపాడు: జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మండలంలోని ఆయా గ్రామాల్లో ఉత్సాహంగా జరుగుతోంది. మండలంలోని వెల్లంకి, జయంతి, చెన్నారావుపాలెం, జుజ్జూరుతో పాటు పలు గ్రామాలలో బుధవారం గృహ సారథులు, సచివాలయ కన్వీనర్‌లు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వ పాలనకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనకు తేడాలు వివరించి గృహ యజమానుల అనుమతితో ఇళ్లకు, ఫోన్‌లకు స్టిక్కర్‌లు అంటిస్తున్నారు. నాలుగేళ్లగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మంచిని వివరించి ప్రజా మద్దతు



గుండబోయినపాలెంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఉదయభాను



జుజ్జూరులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, నాయకులు, గృహ సారథులు



కంచికచర్లలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న ఎంపీపీ మలక్ బషీర్, జెడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి

పుస్తకంలోని ప్రశ్నలకు ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, సర్పంచ్‌లు పత్తిపాటి మల్లికార్జునరావు, బండి విజయ్‌పాల్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్‌కు విశేష స్పందన

కంచికచర్ల: జగనన్నే మా భవిష్యత్తు అనేది ప్రజల ఆకాంక్ష అని జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ అన్నారు. కంచికచర్లలో వైఎస్సార్ సీపీ మండల, పట్టణ కన్వీనర్లు నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు, సర్పంచి వేల్పుల సునీత ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలన్నీ ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్నామన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, ఎల్లో మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలంతా తిప్పికొట్టాలన్నారు. మండలంలోని గొట్టుముక్కలలో గుదే రంగారావు, గుదే అక్కారావు, ఎంపీటీసీ సభ్యులు గుదే సరస్వతి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. మండలంలోని గండేపల్లిలో సర్పంచి బి.రవికుమార్, పరిటాలలో సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, మోగులూరులో వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, వేములపల్లిలో సర్పంచి ఉయ్యూరు హనుమాయమ్మ, కీసరలో సర్పంచి పేరం నర్సమ్మల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, పరిటాల రాము, చింతా రవీంద్రనాథ్, మార్త శ్రీనివాసరావు, వేల్పుల రమేష్, , దేవరకొండ గురవయ్య, లగడపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సుస్థిర పాలన

వత్సవాయి :రాష్ట్రంలో జగనన్నతోనే సుస్థిరపాలన జరుగుతుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాదెల రామారావు, సచివాలయాల మండల కన్వీనర్ లేళ్ల నాగేంద్రరెడ్డి తెలిపారు. బుధవారం వత్సవాయి, పోలంపల్లి, మక్కపేట, భీమవరం కన్నెవీడు, కంభంపాడు, వేములనర్వ గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గృహసారథులు, వలంటీర్లు, కన్వీనర్లు ఇంటింటినీ సందర్శించి గత ప్రభుత్వ పనితీరు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పనితీరుకు మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారుల మాటల్లోనే అడిగి తెలుసుకుంటున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, సర్పంచులు భూక్యా సీతమ్మ, గుడేటి శారమ్మ, చావా దుర్గారాణి, భీమాల సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు కనగాల రమేష్, చింతకుంట్ల వెంకటరెడ్డి, గుండం రంగారెడ్డి, రమాకాంత్, భూక్యా రాజానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం

నందిగామ టౌన్: ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు పథకాలను ప్రవేశపెట్టటమే కాకుండా సమర్థంగా అమలు చేస్తున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. మండలంలోని పెద్దవరం గ్రామంలో మంగునూరు కోటిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తాధ్వర్యంలో శంకర కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా ప్రభుత్వం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కళ్లద్దాలు అందించటంతో పాటు శస్త్ర చికిత్సలు సైతం ఉచితంగా చేయిస్తోందన్నారు. కోటిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించటం అభినందనీయమని తెలిపారు.వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల కన్వీనర్‌లు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మంచాల చంద్రశేఖర్, సర్పంచ్ బాణావత్ దేవిలి, ఎంపీటీసీ సభ్యుడు సింగంశెట్టి నాగేశ్వరరావు, నాయకులు కొండా కృష్ణారెడ్డి, నెలకుదిటి శివనాగేశ్వరరావు, పారుపల్లి హరిబాబు, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోవులకు వరిగడ్డి సరఫరాకు సహకరించాలి

పెనుగంచిప్రోలు: గ్రామంలో ఉన్న శ్రీతిరుపతమ్మ వారి ఆలయ గోశాలలో గోవులకు భక్తులు, దాతల నుంచి ఉచితంగా వరిగడ్డి సేకరించేందుకు సంకల్పించామని ఆలయ ఈఓ లీలాకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల దాతలు ఉంటే వారి పొలంలోని గడ్డిని ఉచితంగా అందించి సహకరించాలన్నారు. దూర ప్రాంతాల నుంచి తీసుకురావల్సి వస్తే ట్రాక్టర్ కిరాయి, దిగుమతి ఖర్చు ఆలయం వారు ఏర్పాటు చేస్తారన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

గౌరవరం(జగ్గయ్యపేట): మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో 98.44 శాతం మేర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. గ్రామంలోని సచివాలయం వద్ద వైఎస్సార్ ఈబీసీ నేస్తం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వారివారి ఖాతాలలో జమ చేసిన సందర్భంగా బుధవారం సీఎం జగన్ చిత్రపటానికి ఎమ్మెల్యే ఉదయభాను క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన 4,39,068 మంది అక్కచెల్లెమ్మలకు రూ.658.60 కోట్ల ఆర్థిక సహకారాన్ని నేరుగా వారి ఖాతాలలో జమ చేశారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 46 నెలల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో



గౌరవరంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న విప్ ఉదయభాను

సొసైటీ చైర్మన్ సయ్యద్ బాలసైదా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నాబత్తుల శ్రీనివాసరావు, బూతుకూరి శ్రీనివాసరెడ్డి, జగదీష్, రవిశంకర్ పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు

మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ఆదేశం

జగ్గయ్యపేటఅర్బన్: విధుల్లో నిర్లక్ష్యం వహించిన పారిశుద్ధ్య సిబ్బందిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య అధికారులను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆదేశించారు. బుధవారం స్థానిక 31 వ వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. సంబంధిత వార్డు కౌన్సిలర్, వార్డు శానిటేషన్ సెక్రటరీ, ఎమినిటీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు. వార్డులో ప్రస్తుతం పనిచేస్తున్న పారిశుద్ధ్య పనివాళ్లు రోజువారీ చెత్త కలెక్షన్‌కు రావడం లేదని, వార్డులో పక్కా రోడ్లు, డ్రెయిన్లు లేనందున ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే పురపాలక సంఘం అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరారు. పారిశుద్ధ్య పనులను మెరుగుపరచటానికి పురపాలక సంఘం ఒక ఆటోను ఏర్పాటుచేసి 100 శాతం చెత్త సేకరణ చేపట్టాలని, డ్రెయిన్ల పూడిక తీత పనులను చేపట్టాలని కోరారు. బుల్‌డోజర్‌ను



వార్డుల్లో పర్యటనలో సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

ఉపయోగించి పిచ్చి మొక్కలను తొలగించి వెంటనే సమస్యను పరిష్కరించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. వార్డులో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదేశించారు. కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, విజయవాడ దుర్గ గుడి ట్రస్ట్ బోర్డు సభ్యులు నంబూరి రవి తదితరులు పాల్గొన్నారు.

వెలగని వీధి లైట్లకు క్రమ పద్ధతిలో మరమ్మతులు



జగ్గయ్యపేటఅర్బన్: పట్టణంలో అన్ని వార్డుల్లో వెలగని వీధి లైట్లను త్వరలో ఒక క్రమ పద్ధతి ద్వారా మరమ్మతులు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో బుధవారం ఎల్ఈడీ వీధి దీపాల మరమ్మతుల విషయమై సంబంధిత ఈఈఎస్ఎల్ కంపెనీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణ పరిధిలో వెలగని సుమారు 200 వీధి లైట్లను రాగల 7 రోజుల్లో సచివాలయాల వారీగా ఏర్పాటుచేసిన షెడ్యూలు ప్రకారం మరమ్మతులు చేయాల్సిందిగా కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. డీఈఈ శివకోటేశ్వరరావు, ఎల్ఈడీ వీధి దీపాల ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై సీపీఎం ప్రచార కార్యక్రమం

నందిగామ: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీపీఎం నాయకుడు చనుమోలు సైదులు తెలిపారు. సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం నందిగామ పట్టణంలో జాయింట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14వ తేదీ నుంచి వారం రోజులపాటు ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ ప్రచార కార్యక్రమంలో పలు అంశాలపై ప్రజలకు తెలియజేస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రచారం నిర్వహించి ఏప్రిల్ 24న గాంధీ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు చుండూరు వెంకట సుబ్బారావు, కటారపు గోపాల్, సయ్యద్ ఖాసిం, గోపి నాయక్, కట్టు చామంతి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరంలో 300 మందికి పరీక్షలు



శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారితో వైద్యులు, సిస్టర్లు

జగ్గయ్యపేటఅర్బన్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ హాస్పిటల్(అమెరికన్) ఆస్పత్రిలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో దాదాపు 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో అవసరమైన 100 మందికి పైగా వ్యక్తులను నూజివీడు తీసుకువెళ్లి ఆపరేషన్లు చేయించనున్నట్లు అడ్మినిస్ట్రేటర్ సిస్టర్ క్లారిట్ తెలిపారు. శిబిరంలో డాక్టర్ దేవదత్తం, డాక్టర్ డానియెల్, ఫాదర్ స్వామినాథన్, సుపీరియర్ సిస్టర్ మేరి ఆంటో, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తల కవ్వింపు చర్యలు

గరుడాచలం(జగ్గయ్యపేట): గ్రామంలోని వీర నారసింహ స్వామి ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, ఎంపీ కేశినేని నాని, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అక్కడకు వచ్చారు. టీడీపీ నాయకులు ప్రారంభ స్థలం వద్దకు ప్రచార రథం తీసుకురావటంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ వాహనాలను బయటే ఆపి టీడీపీ ప్రచార రథాన్ని అనుమతించటంపై పోలీసులను ప్రశ్నించారు. టీడీపీ కార్యకర్తలు డీజే సౌండ్ పెట్టి గందరగోళ పరిస్థితులను సృష్టించారు. దీంతో టీడీపీ ప్రచార రథాన్ని బయటకు పంపాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టుబట్టడంతో రెండు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరువర్గాలను అదుపు చేసేందుకు పోలీసులకు కొంత సమయం పట్టింది. కార్యక్రమం ప్రారంభం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డారు. టీడీపీ జెండాలను చూపుతూ దుర్భాషలాడారు. స్పందించిన పోలీసులు టీడీపీ ప్రచార రథాన్ని బయటకు పంపటంతో వివాదం సద్దుమణిగింది.



టీడీపీ జెండాలతో రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్న కార్యకర్తలు

పున్నవల్లిలో గడపగడపకూ పర్యటన

నందిగామ టౌన్: గడపగడపకూ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. చందర్లపాడు మండలం పున్నవల్లి గ్రామంలో బుధవారం రాత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కుల,మతాలు, రాజకీయాలు, పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ఆయనకు అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు.



పున్నవల్లి గడపగడపలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

భూ వివాదాల పరిష్కారానికే రీ సర్వే

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: దీర్ఘకాలంగా నెలకొన్న రైతుల భూ వివాదాల పరిష్కారానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూముల రీ సర్వే నిర్వహిస్తున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు అన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా మండలంలోని పెద్దవరం గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీ సర్వేను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ సుమారు 100 ఏళ్ల తరువాత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా భూముల రీసర్వే నిర్వహిస్తున్నారన్నారు. అత్యాధునిక పరికరాలు, డ్రోన్‌లతో సర్వే నిర్వహించి హద్దు రాళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల రైతుల మధ్య నెలకొన్న సాగు భూముల సరిహద్దు వివాదాలు పూర్తిగా తొలగిపోతాయని తెలిపారు. సర్వే వివరాలను డిజిటలైజ్ చేసి భద్రంగా ఉంచటంతో పాటు కమతానికి గుర్తింపు నంబరు కేటాయిస్తారని చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సర్వే చేయాలని సిబ్బందికి సూచించారు. రైతులు కూడా సిబ్బందికి సహకరించాలని కోరారు. అనంతరం సర్వేకు వినియోగిస్తున్న డ్రోన్‌లు, తదితర పరికరాలను పరిశీలించి సర్వే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల కన్వీనర్‌లు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మంచాల చంద్రశేఖర్, సర్పంచ్ బాణావత్ దేవిలి, ఎంపీటీసీ సభ్యుడు సింగంశెట్టి నాగేశ్వరరావు, నాయకులు కొండా కృష్ణారెడ్డి, నెలకుదిటి శివనాగేశ్వరరావు, పారుపల్లి హరిబాబు, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



భూముల రీ సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

సచివాలయాలతో జవాబుదారీ పాలన

- తోటరావులపాడులో సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్
- ప్రారంభించిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన గ్రామ సచివాలయాలతో ప్రజలకు పారదర్శక, జవాబుదారీ పాలన అందుతుందని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. చందర్లపాడు మండలం తోటరావులపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.40 లక్షలతో గ్రామ సచివాలయ భవనం, రూ.17.67 లక్షలతో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ భవనాన్ని నిర్మించారన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించటంతో పాటు పల్లె సీమలను పట్టణాలకు దీటుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. అడిగిందే తడవుగా భారీ ఎత్తున నిధులు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వాలలో చూడని అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపుతున్నారన్నారు.

మౌలిక వసతులు కల్పించటమే నిజమైన అభివృద్ధి

అభివృద్ధి అంటే ఆకాశాన్ని తాకే బహుళ అంతస్తులు కాదని, ప్రతి ఒక్క సామాన్యునికి అవసరమైన వసతులు కల్పించటమే నిజమైన అభివృద్ధి అని జగన్‌మోహనరావు వివరించారు. గత ప్రభుత్వ పాలనలో కనీసం పంచాయతీ కార్యాలయానికి కూడా భవనం ఉండేది కాదని, దీంతో గ్రామ పాలనకు అంతరాయం కలిగి ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వ పథకాల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలు కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది కానీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్, సచివాలయ వ్యవస్థతో ఇంటి ముంగిటకే పథకాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు మంచి చేసే ప్రభుత్వ పాలన సాగుతుందని ప్రజలు అండగా ఉండాలని కోరారు. అనంతరం సచివాలయ భవన నిర్మాణానికి స్థలం అందించిన దాత దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు.

ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ ప్రారంభం

వ్యవసాయం దండుగ అన్న ప్రభుత్వాలను ప్రజలు గతంలో చూశారని, కానీ వ్యవసాయాన్ని పండుగ చేసే పాలనను మాత్రం ఇప్పుడే చూస్తున్నారని శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. చందర్లపాడు మండలంలోని తోటరావులపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ చంద్రబాబు వ్యవసాయ రంగాన్ని గాలికొదిలి పాలన సాగిస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం వ్యవసాయ రంగానికి, దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నారన్నారు. గ్రామాలల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రాయితీపై విత్తనాలు, పురుగు మందులు, ఎరువులతో పాటు రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి ఖర్చులకు ఆర్థిక సహకార మందిస్తూ రైతు బాంధవునిగా నిలిచారని కొనియాడారు.

మన ఊరిలోనే వైద్యం..

వైద్యం కోసం ఎక్కడికీ పోవాల్సిన పని లేదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా మన ఊరిలోనే నాణ్యమైన ఉచిత వైద్యమందుతుందని అరుణకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ములకలపల్లి లక్ష్మీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ములకలపల్లి కృష్ణమోహన్, ఏరువ సంజీవరెడ్డి, దొంతిరెడ్డి మాధవరెడ్డి, కొమ్మినేని మాలేశ్వరరావు, ములకలపల్లి వెంకట్రావ్, వైఎస్ఎన్ ప్రసాద్, ములకలపల్లి నాసరయ్య, మీరా హుసేన్, మాణిక్యరావు, తొండపు వెంకటేశ్వరరావు, కోట చంద్రరావు, కందుల నాగేశ్వరరావు, ఏడీ రమణమూర్తి, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

కమ్యూనిటీ హాలు ప్రారంభం

గరుడాచలం(జగ్గయ్యపేట): ప్రజా సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. గ్రామంలోని వీర నారసింహ స్వామి వారి ఆలయం వద్ద రూ.82 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని)తో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, సర్పంచ్ బూతుకూరి లక్ష్మీనాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్ ప్రభాకర్, కేడీసీసీబీ డైరెక్టర్ రవిశంకర్, ఏఎంసీ చైర్మన్ విజయశేఖర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఆకుల బాజీ, జంగాల వాసు, కాసరగడ్డ రామారావు, శేషయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న విప్ ఉదయభాను, ఎంపీ కేశినేని